అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

సారపాక, అక్టోబర్ 17 : సారపాక, ఇరవెండి, మోతే పట్టీనగర్, కోయగూడెం, తాళ్లగొమ్మూరు పంచాయతీల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు మూడోరోజు మంగళవారం కొనసాగాయి. సారపాకలోని గాంధీనగర్ వద్ద కనకదుర్గమ్మ అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించగా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహించారు. పలు మండపాల్లో కనకదుర్గమ్మ అమ్మవార్లని అలంకరించి వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో కూడా కొలువుదీరిన కనకదుర్గమ్మ అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గుండాలలో అన్నదానం

గుండాల, అక్టోబర్ 17: గుండాలలో బతుకమ్మ ఘాట్ వద్ద దుర్గా దేవి సన్నిధిలో శ్రీ కాశీ అన్నపూర్ణా దేవికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైద్యాధికారి మనీశ్ రెడ్డి, గ్రామపెద్దలు మానాల వెంకన్న, పోలు కనకయ్య, ఇల్లందుల నర్సింహులు, ఉత్సవ కమిటి సభ్యులు సురేశ్, వల్లోజి విద్యాసాగర్, రమేశ్, సతీశ్, వంశీ, పవన్, సంతు, పాపాచారి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

రేగా విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ ప్రచారం

సారపాక, అక్టోబర్ 17 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్, పినపాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు గెలుపు నల్లేరుపై నడకేనని బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. సారపాక పంచాయతీలోని పలు కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాజాగా సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజలందరికీ ఉపయోగపడేలా ఉందని వివరిస్తూ రేగాను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించినట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, భూక్యా కృష్ణ, దాసరి వెంకటరమణారెడ్డి, పోగు రవి, కాకాని రాంబాబు, నాగ సురేశ్, రాయల నరేంద్ర, దేవుళ్ల గురవయ్య, ములకలపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం : వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

సారపాక : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అశ్వాపురం, అక్టోబర్ 17 : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావును రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత వాల్‌పోస్టర్లను అంటించి బీఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కొండా బాబూరావు, వల్లెపోగు రాము, సంతోషరావు, సాంబయ్య, బాబూరావు, సాయితేజ, సాయి, దిలీప్, సబాస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, అక్టోబర్ 17 : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావును గెలిపించాలని యూత్ నాయకులు మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. యూత్ మండల అధ్యక్షుడు గోనెల నాని ఆధ్వర్యంలో యూత్ నాయకులు పలు కాలనీల్లో ఇంటింటికి వెళ్లి వాల్‌పోస్టర్లు అంటించి నియోజకవర్గంలో రేగా చేస్తున్న అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో నాయకులు తోకల సతీశ్, రాజు, ప్రసాద్, నీరుడు సంపత్, శాంకూరి సతీశ్, మేకల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్ : వాల్‌పోస్టర్లు అంటిస్తున్న యూత్ నాయకులు

బాధితుడికి రేగా సతీమణి పరామర్శ

చంద్రును పరామర్శిస్తున్న రేగా సతీమణి సుధారాణి

అశ్వాపురం, అక్టోబర్ 17 : కల్యాణపురం తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బానోత్ చంద్రు పాము కాటుకు గురై భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి చంద్రును పరామర్శించారు. ఆమె వెంట నాయకులు వెన్న అశోక్‌కుమార్, రమేశ్, హర్షనాయుడు, మేకల రవి, సురేందర్ పటేల్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి జడ్పీటీసీ పరామర్శ

బూర్గంపహాడ్, అక్టోబర్ 17 : మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన దారా రామ్మూర్తి సతీమణి ఈశ్వరమ్మ ఇటీవల మృతి చెందారు. జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పలువురు నాయకులు మంగళవారం రామ్మూర్తి నివాసానికి వెళ్లి ఈశ్వరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు చేతుల పెద్దవీర్రాజు, బత్తుల రామకొండారెడ్డి, కైపు బాలనాగిరెడ్డి, గాదె నర్సిరెడ్డి, మూలా బాలిరెడ్డి, వెంకటరెడ్డి, లక్ష్మిరెడ్డి, గంగుల చంద్రశేఖర్‌రెడ్డి, కామిరెడ్డి సంజీవరెడ్డి, గంటా రమేశ్, ఎనుముల నర్సింహారావు, కొప్పు వెంకటేశ్వర్లు, పెరిక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంలో వైద్య శిబిరం

మణుగూరు టౌన్, అక్టోబర్17: మణుగూరులోని విజయనగరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, సూపర్‌వైజర్ పుష్పారాణి, రాంప్రసాద్, శైలజ, రవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వాటర్ ఫిల్టర్లు

చండ్రుగొండ, అక్టోబర్ 17 : అంగన్‌వాడీ సెంటర్లకు అందించిన వాటర్ ఫిల్టర్లను సద్వినియోగం చేసుకోవాలని పీడీపీవో నిర్మలాజ్యోతి సూచించారు. ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం నుంచి వచ్చిన వాటర్ ఫిల్టర్లను అంగన్‌వాడీ టీచర్లకు అమె అందజేసి మాట్లాడారు. గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు పౌష్టికాహార కేంద్రాలుగా మారాయని అన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాణి, శకుంతల, అరుణ, లక్ష్మి, గంగాజలం, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు భారతి, అనిత, శోభారాణి పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

కరకగూడెం, అక్టోబర్17 : కరకగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో వాహనాల తనిఖీల్లో భాగంగా పోలీసులు మంగళవారం రూ. 1.28 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజారాం తెలిపారు. ఎలాంటి పత్రాలు లేకుండా ఆటోలో కరకగూడెం నుంచి రఘునాథపాలెం తీసుకెళ్తున్న మహిళ నుంచి నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నగదును తరలించేటప్పుడు సరైన ఆధారాలతో వెళ్లాలని సూచించారు.

ఆళ్లపల్లి : వాహనాలను తనిఖీ చేస్తున్న అధికారి

ఆళ్లపల్లి, అక్టోబర్ 17 : మండలంలో పలు చోట్ల ఎన్నికల అధికారులు, గుండాల ఇరిగేషన్ ఏఈ గణేశ్‌నాయక్ మంగళవారం ముమ్మరంగా వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సరైన ధ్రువపత్రాలు లేకుండా ఎవరైనా రూ.50 వేలకు మించి నగదు రవాణా చేస్తే చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రాజేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం : నగదు సీజ్ చేస్తున్న పోలీసులు

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 17 :ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇల్లెందు పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. మంగళవారం మండలంలోని రొంపేడు చెక్‌పోస్టు వద్ద వాహనాలను డీఎస్పీ రమణమూర్తి నేతృత్వంలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎవరైనా రూ.50 వేల కంటే అధిక నగదును తీసుకెళ్తే వారిపై కేసు నమోదు చేస్తున్నారు. అత్యవసర నిమిత్తం ఎవరైనా అధిక మొత్తంలో నగదు తీసుకెళ్లాలనుకుంటే అధికారుల ఆదేశాలతో కూడిన అనుమతులు, రశీదులు తప్పనిసరిగా పోలీసులకు తెలియజేస్తున్నారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ లింగయ్య, కానిస్టేబుల్ ఎల్లయ్య, హోంగార్డు వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు

సారపాక, అక్టోబర్ 17 : సారపాకలోని బసప్పక్యాంప్, రావిచెట్టు వద్ద, ప్రగతి విద్యానికేతన్ రెండవ వీధి తదితర కాలనీలు, గ్రామాల్లో వాడవాడలా మహిళలు బతుకమ్మలను వివిధ ఆకృతుల్లో పేర్చి సంబురాలు నిర్వహించారు. నాల్గోరోజు మంగళవారం ముద్దపప్పు బతుకమ్మను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు నానబియ్యం బతుకమ్మకు నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లంతో కలిపి తయారుచేసిన నైవేద్యం సమర్పించి ప్రసాదంగా స్వీకరించారు. బసప్పక్యాంప్‌లో బతుకమ్మ వద్ద మహిళలు ఆడిపాడి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

టేకులపల్లి, అక్టోబర్ 17 : ఇంటర్మీడియట్ విద్యార్థులు క్రమశిక్షణతో సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కల్పన అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోమంగళవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ప్రిన్సిపాల్ కల్పన మాట్లాడారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ స్థాయి ఎంతో ముఖ్యమైనదని, ఈ దశలోనే అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. సెల్ ఫోన్లు, ఫ్యాషన్ల మోజుకి గురికాకుండా తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జయశ్రీ, కృష్ణమూర్తి, బసవమ్మ, సత్యవతి, ముంతాజ్ అలీ, శంకర్‌రావు, వేణుగోపాల్, యాఖుబ్, వరలక్ష్మి, ప్రమోద్‌కుమార్, నాగేశ్వరరావు, బుల్లారావు, రమేష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

పినపాక, అక్టోబర్ 17 : కళాశాలలో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి బి సులోచన రాణి అధ్యాపకులకు సూచించారు. మంగళవారం ఆమె పినపాక ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు టీచింగ్ మెథడ్‌లో స్కిల్స్ పెంపొందించే విధంగా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. వార్షిక పరీక్షలే కాకుండా పోటీ పరీక్షలు దృష్టిలో పెట్టుకుని చదివించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ శేషుబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు

రికార్డులను పరిశీలిస్తున్న అధికారి సులోచనరాణి

కృష్ణసాగర్ ఐటీఐలో అప్రంటీస్ మేళా

సారపాక, అక్టోబర్ 17 : కృష్ణసాగర్ ఐటీఐలో సోమవారం సాయంత్రం అప్రెంటీస్ షిప్ మేళాను నిర్వహించారు. కార్యక్రమానికి మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ప్రభాకర్, కొత్తగూడెం ఐటీఐ ట్రైనింగ్ ఆఫీసర్ బి.రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మొత్తం 98 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 42 మంది ఎలక్ట్రీషియన్లు, 17 మంది ఫిట్టర్‌లు ఎంపికైనట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.చంద్రమోహన్, ట్రైనింగ్, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లు టి.ధర్మాచారి, జి.వెంకటేశ్వరరావు, ఎం.రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

అప్రంటీస్ మేళాలో పాల్గొన్న నిర్వాహకులు

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

ఆళ్లపల్లి, అక్టోబరు 17 : మర్కోడు గ్రామంలో శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదుగంపురం దయాకర్‌చారి – లక్ష్మి ప్రసన్న దంపతులు అమ్మవారి విగ్రహాన్ని మంగళవారం ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.